
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 22 నవంబరు 2024


# తొమ్మిది నెలల ప్రాథమిక శిక్షణ పూర్తి....

● పూర్తి స్థాయి కానిస్టేబుల్స్ గా విధులలో చేరుతున్న ట్రైనీ కానిస్టేబుల్స్ ● హార్దిక శుభాకాంక్షలు తెలిపిన విమెన్ సేఫ్టీ వింగ్, డిఐజి రెమా రాజేశ్వరి ఐపియస్ ● శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు మరువలేనివి ● జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఐఎయస్





నిజాయితీ, నిబ్బద్ధతతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలి

: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్




మిగతా 5లో


## జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024-25

అటహా సంఘు ప్రారంభించిన జిల్లా కలెక్టర్






మిగతా 5లో


## కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలి

జిన్నారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

: కలెక్టర్ వల్లూరు క్రాంతి




మిగతా 4లో


## విద్యారంగ పటిష్టతకు కృషి...

-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

-ఉపాధ్యాయుడి సహకారంతో క్రీడాదుస్తులు, బూట్లు పంపిణీ




మిగతా 4లో



సూర్య

www.suryaa.com

విలేకరులు కావలెను

ఈ క్రింది జోన్‌లలో పనిచేయుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.

కావలసిన సెంటర్లు

గుమ్మడిదల, అమీన్‌పూర్, కంది, సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, మునిపల్లి, మొగుడంపల్లి, నారాయణఖేడ్, సిర్గాపూర్, మానూర్, నాగలిగిద్ద, కంగ్టి, నిజాంపేట్, హత్నూర్, చౌటుకూరు, వట్‌పల్లి, ఝరాసంగం.

ఆసక్తి గల అభ్యర్థులు

సంప్రదించవలసిన ఫోన్ నెం. 9949922815

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# విజ్ఞాన శాస్త్ర ప్రచారమే జెవివి లక్ష్యం

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు మొలుగు బాలరాజు



మేజర్ న్యూస్,నంగునూర్: సామాన్య ప్రజానీకంతో పాటు ప్రతి ఒక్కరికి శాస్త్ర ప్రచారం చేయడం ద్వారా రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలు అలవర్చుకొనేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని ఆ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యుడు మొలుగు బాలరాజు చెప్పారు. గురువారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీవ పరిణామ సిద్ధాంత ప్రచార ఉద్యమ గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ఫలితాలు ప్రతి ఒక్కరికి అందాలంటే అందరూ అక్షరాస్యులు కావాలని చెప్పారు. ఇందులో భాగంగానే జన విజ్ఞాన వేదిక అందరికీ విద్య అందరికీ బాధ్యత అనే నినాదంతో అక్షరాస్యత కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా నిర్వహించిందని అన్నారు. ప్రజల కోసం.. ప్రగతి కోసం.. శాంతి కోసం.. దేశం కోసం..స్వావలంబన కోసం.. పర్యావరణ పరిరక్షణ కోసం విజ్ఞాన శాస్త్రం అనే నినాదంతో జనవిజ్ఞాన వేదిక పని చేస్తున్నదని చెప్పారు. ప్రతి జాతి యాదతతంగా కాకుండా తన పూర్వీకుల నుండి ఆవిర్భవించిందని చార్లెస్ డార్లింగ్ తన జీవపరిణామ సిద్ధాంతంలో పేర్కొన్నాడని చెప్పారు. మారుతున్న ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా పరిణామం చెందడం సహజమని చెప్పారు. జాతుల ఆవిర్భావం గురించి వివరించిన జీవ పరిణామ సిద్ధాంతాన్ని విజ్ఞాన శాస్త్ర పాఠ్య ప్రణాళిక నుంచి తొలగించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, గిరి తిరుపతి, కె. బిక్షపతి, కె. ఉమామహేశ్వరి, సీ హెచ్. సతీశ్, ఎస్.రమణారెడ్డి, ఎం.రాములు, గణపతి, తడకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట కోసిన తర్వాత మొదల్లను తగలబెట్టరాదు

## రైతులు వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలి : మండల వ్యవసాయ అధికారి గణేష్

కొండాపూర్ మేజర్ న్యూస్: రైతులు వరి పంట కోసిన తర్వాత వరి మొదలను కాలపెడుతున్నారని ఇలా కాల్చడం వల్ల భూమిలో ఉండే వివిధ రకాల సూక్ష్మజీవులు కాలిపోయి భూమి సారవంతం కోల్పోతుందని మండల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు వరి కోయల అవశేషాలను కుళ్లింపజేయడంలో ( డీకంపోజ్) ఎస్ ఎన్ పి( సింగిల్ సూపర్ ఫాస్ఫేట్) ఉపయోగించే విధానం ఎకరానికి 50 కిలోల ఎస్ ఎన్ పి 10- 15 కిలోల యూరియాను వరి కొయ్యల అవశేషాలపై చల్లాలన్నారు అలాగే నీటి తడి ద్వారా డికంపోజింగ్ వేగవంతం చేయవచ్చు వరి అవశేషాలను రోటవేటర్ ద్వారా మట్టిలో కలియదున్ని పోషకాలను విడుదలవుతూ 20- 30 రోజుల్లో కొయ్యలు అవశేషాలు పూర్తిగా కుళ్లిపోతాయి మట్టిలో జీవ సత్వం పెరిగి ఉత్పాదకత మెరుగవుతుంది రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది ఎరువులు భూమిలో వేసినప్పుడు అది మొక్క తీసుకునే రూపంలో మార్చుటకు ఈ సూక్ష్మజీవులు తోడ్పడతాయన్నారు ఒకసారి పొలంలోని వరి కొయ్యలను కాలబెడితే వ్యవసాయం 20 సంవత్సరాల వెనుకకు పోతుందన్నారు రైతులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించే సూచనలను పాటించి వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను కొనసాగిస్తూ మంచి దిగుబడి పంటలను పండించాలన్నారు.



# గిరిజన హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వం

## ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన సంక్షేమ అధ్యక్షులు వినోద్ నాయక్



కొండాపూర్ మేజర్ న్యూస్:- ఫార్మా కంపెనీ కోసం ప్రభుత్వం బలవంతంగా గిరిజన భూములను లాక్ ఉంటుందని గిరిజన హక్కులను కాలరాస్తూ బలవంతంగా భూములను మార్కెట్ రేటు కాకుండా తక్కువ ధరకే ఇవ్వాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తుందని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్ తెలిపారు బుధవారం పులిచెర్ల లగచర్ల తాండవాసులను పరామర్శించేందుకు వెళ్లిన తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు అక్కడి తండా మహిళలు తమ కుటుంబ సభ్యులపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా ఢిల్లీలో ఎస్సీ ఎస్టీ కమిషన్ కలవడానికి వెళ్లారని అక్కడి రెండు తాండాలలో వారిని పరామర్శించి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకోవడానికి వెళ్లిన తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారన్నారు ప్రభుత్వం గిరిజనులపై చేస్తున్న దౌర్జన్యాన్ని అక్రమ కేసులను వెంటనే విరమించుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా గిరిజనుల ఏకం చేసి న్యాయం కోసం శాంతియుతంగా పోరాడుతామన్నారు ఉమ్మడి మెదక్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు రాజేంద్ర నాయక్ కొండాపూర్ మండల అధ్యక్షులు వినోద్ పాల్గొన్నారు

# చేపల ఉత్పాదకతపై అందరికీ అవగాహన తప్పనిసరి

## మత్స్య శాఖ జిల్లా అధికారి వరదారెడ్డి



సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రపంచ చేపల దినోత్సవం సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మత్స్యాభివృద్ధి శాఖ సిద్దిపేట జిల్లా అధికారి వరదా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం మొత్తానికి మత్స్య అభివృద్ధి చాలా అవసరమని చేపల ఉత్పత్తి శాతాన్ని పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.అదే విధంగా చేపల్లో వచ్చే సీజనల్ వ్యాధులు-నివారణ,చేపల విత్తనోత్పత్తి,చేపల ఆహార ఉత్పత్తి,చేపల్లో ఉండే ఆహార విలువలు దానివల్ల కలిగే లాభాలపట్ల అవగాహన కలిగి ఉండటమే కాక ప్రతిఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. 1997లో ప్రపంచ దేశాల ప్రముఖులు,మత్స్యరంగ నిపుణులు,వ్యవసాయరంగ నిపుణులు,రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇకనుండి నవంబర్ 21వ తేదీన ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించారని తెలియజేసారు.ఫిషరీస్ డిపార్ట్మెంట్ తరపున ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు సహాయసహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సునిత మాట్లాడుతూ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిషరీస్ విద్యార్థులు చాలా చక్కగా పనిచేస్తున్నారని,ప్రయోగాలు చేస్తూ విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో చక్కని అవకాశాలు పొందవచ్చని తెలియజేసారు. మానసిక ఒత్తిడిని దూరం చేసేలా ఏర్పాటు చేసిన అక్వేరియంలను సందర్శించి విద్యార్థులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, జంతుశాస్త్ర,మత్స్యశాస్త్ర శాఖ విభాగాధిపతి డాక్టర్ పి.అయోధ్యారెడ్డి,కళాశాల పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్.గోపాల సుదర్శనం,అధ్యాపకులు హేమలత,డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ టి.జగదీశ్వరాచారి,డాక్టర్ పుణ్యమ్మ,వైకుంఠం,రామ్ కుమార్,వెంకటేశ్,చక్రవర్తి విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎం పి రఘునందన్ రావు అడేశాల మేరకు

## బాధిత కుటుంబాలకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన బి జె పి మండల ఉపాధ్యక్షులు గడ్డ మీది స్వామి



దుబ్బాక ( అర్ సి) మేజర్ న్యూస్: మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఇందుప్రియల్ గ్రామానికి చెందిన గడ్డమీది నాగలక్ష్మి భర్త శంకర్ కు 33,000/- వేల చెక్కును తుప్పది బాబు తండ్రి కొండయ్య కు 14500/వేల ఐదు వందల రూపాయల చెక్కులను దౌల్తాబాద్ మండల బి జె పి ఉపాధ్యక్షులు గడ్డ మీది స్వామి అందజేశారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఎవరైనా కార్పోరేట్ హాస్పిటలలో వైద్యం చేయించుకుంటే ఆ బిల్లులను మాకు గాని మా కార్యకర్తలకు గాని అందజేస్తే ఎంతో కొంత సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద బాధిత కుటుంబానికి బాసటగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు తిరుపతి గ్రామ అధ్యక్షులు బరకం సత్తయ్య కార్యకర్తలు వీరమ్మ యాదగిరి వీరమ్మ చంద్రం వేమ యాదగిరి మరికంటి రాజు సురేష్ గడ్డమీది కిష్టయ్య ధర్మారం చంద్రం కాసులవాద కృష్ణయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుతో పాటు కరాటే శిక్షణ పై శ్రద్ధ వహించాలి

**- ఆత్మరకక్షణకు కరాటే శిక్షణ దోహదం - లచ్చపేట మోడల్ స్కూల్లో కరాటే శిక్షణ కార్యక్రమం ప్రారంభం - మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్**



దుబ్బాక (అర్ సి) మేజర్ న్యూస్:విద్యార్థుల ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతాయని, చదువుతో పాటు కరాటే శిక్షణ పై విద్యార్థులు శ్రద్ధ వహించాలని దుబ్బాక మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ అన్నారు.గురువారం దుబ్బాక పట్టణంలోని లచ్చపేట మోడల్ స్కూల్లో పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చిబాబు ఆధ్వర్యంలో చేపట్టిన కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ జోగు ప్రభుదాస్ ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థిని విద్యార్థులకు ఆత్మరక్షణకు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ఇచ్చే శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో పాటు కరాటే శిక్షణను నేర్చుకోవాలన్నారు. ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యాయత్నాలను ఎదుర్కోవడంతో పాటు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండడానికి ఈ శిక్షణ ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో ధర్మాజీపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి సాదత్ అలీ సిఆర్పి నవీన్ కుమార్ ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలు



మద్దూరు/మేజర్ న్యూస్: మండలంలోని జాలపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్ ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్య సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని ఆయన అన్నారు. ముదిరాజులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్షులు గొడుగు జంపన్న, ముదిరాజ్ సంఘం కుల పెద్ద మనుషులు పోతిరెడ్డి శ్రీనివాస్ సోసైటీ సభ్యులు కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల పై దాడులు చెస్తున్న నిందితులకు 41 సిఆర్పి కింద బెయిల్ ఇవ్వవద్దు :ఎస్ సి ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కీ వెంకటయ్య



దుబ్బాక ( అర్ సి) మేజర్ న్యూస్: జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్ ల కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బృందం విన్నపం చేశారు. సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో వెనుకబడి వుండి నిత్యం అంటరానితనం వివక్షకు గురవుతు అత్యాచారాలకు గురవుతున్న ఎస్సీ ఎస్టీల పై దాడులు చెస్తున్న నిందితులకు 41 సిఆర్ పి కింద బెయిల్ ఇవ్వకుండా జాతీయ ఎస్సీ కమిషన్ చొరవ చూపాలని జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వాన్ ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కోరారు. డిల్లీ లోని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యాలయం లో కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వాన్ జాతీయ ఎసి కమిషన్ సభ్యులు హన్సర్ సింగ్ ఆర్యాలతో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు జిల్లా శంకర్ లక్ష్మీ నారాయణ,ప్రవీణ్ రామ్ బాబు నాయక్ నీలా దేవిలు సమావేశం అయి వినతిపత్రం సమర్పించి చర్చించారు.దళిత గిరిజనులు రక్షణకు వచ్చిన ప్రత్యేక చట్టానికి 41 సిఅర్పి ని వర్తింప చెయవద్దని కోరారు. 41 సిఅర్పి ప్రకారం నిందితుల అరెస్టు చెసి రిమాండ్ కు పంపకుండా స్టేషను బెయిల్ ఇవ్వడం వల్ల బాధితులను సాక్షులను నిందితులు కేసులను రాజీ చేసుకొవాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని వివరించారు. దీనితో చట్టం స్ఫూర్తి నీరుగారి బాధితులకు రక్షణ కరువైనదన్నారు.ఇందుకు జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వాన్ స్పందిస్తూ ఎస్సీ ఎస్టీ చట్టానికి 41 సిఅర్పిని వర్తింప చెయవద్దని ప్రధాన మంత్రి కి కేంద్ర సామాజిక న్యా శాఖ మంత్రిత్వ శాఖల దృష్టి కి తీసుకవెళ్ళి సుప్రిం కోర్టులో అపిడవిట్ దాఖాలు చెస్తామని హమి ఇచ్చారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. నాలుగు రోజుల పాటు డిల్లీ లో కమిషన్ బృందం పర్యటించి కేంద్ర సామాజిక న్యా మంత్రిత్వ శాఖ మంత్రి అధికారులను కలుస్తామని వెంకటయ్య తెలిపారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో నందిని హెయిర్ సెలూన్ ను ఈరోజు గురువారం నాడు ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్. ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో రాణించాలని స్వశక్తితో ఉపాధిని ఎంచుకోవాలన్నారు. యువత తలుచుకుంటే ఎంతటి వ్యాపార రంగంలోనైనా విజయం సాధిస్తారన్నారు. నందిని హెయిర్ సెలూన్ యజమాని బాలరాజును చింత సాయినాథ్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కలీం పటేల్, 23వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎగమామిడి అనంతమ్మ, నరసింహారెడ్డి, శ్యామల రాజేందర్, శ్రీనివాస్, నక్కల రాజు, ఆబిద్, మహమూద్ బాలరాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం తో ఆలోచించాలి

## నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు. గురువారం నంగునూరు ఉన్నత పాఠశాలలో చెకుముకి మండల స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు మొలుగు బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిభా పరీక్ష ప్రశ్న పత్రాలను ప్రధానోపాధ్యాయుడు రామస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ చుట్టూ జరిగే సంఘటనలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని చెప్పారు. విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. పరిశీలన శక్తిని పెంచుకోవడం ద్వారా ప్రతి విషయాన్ని ఏమిటి, ఎప్పుడు, ఎందుకు, ఎలా, ఏవిధంగా, ఎవరి చేత అని ప్రశ్నించుకుని సమాధానాల కోసం అన్వేషించాలని సూచించారు. అర్థం కాని విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. సాంప్రదాయాల ముసుగులో ప్రబలుతున్న మూఢ నమ్మకాలను తొలగించేందుకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు,అనంతరం ప్రతిభ



పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంస పత్రాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల దుబ్బుడు రవీందర్ రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, గిరి తిరుపతి, కె. బిక్షపతి, కె. ఉమామహేశ్వరి, సీ. హెచ్. సతీశ్, ఎస్.రమణారెడ్డి, ఎం.రాములు, గణపతి,తడకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతన ఒప్పందం చారిత్రాత్మకం

### రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:కార్మిక సంఘం కృషితోనే మెరుగైన వేతన ఒప్పందం సాధ్యపడిందని రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి అన్నారు.గురువారం పారిశ్రామిక వాడలోని ఓస్లో కోగిఫర్ టర్న్ అవుట్ పరిశ్రమ కార్మికులకు పదుకొండు వేల తొమ్మిది వందల(11,900/)రూపాయల మెరుగైన వేతన ఒప్పందాన్ని అమలు చేశారు.ఈ మేరకు డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్ రెడ్డి సమక్షంలో పరిశ్రమ కార్మికులకు రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి సమక్షంలో వేతన ఒప్పంద పత్రాలను అందజేశారు. అనంతరం వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... పరిశ్రమ కార్మికులకు చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లేబర్ అధికారికి ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పద్మా గౌడ్, ముత్యాలరావు, సంతోష్, రంజన్, మల్లి, శ్రీనివాస్, పీ.కే సింగ్, సందీప్ పాత్రో మరియు కార్మికులు పాల్గొన్నారు.

# తూప్రాన్ అయ్యప్ప దేవాలయం వద్ద సిసి రోడ్ ఐ మాస్ లైట్స్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప దేవాలయం వద్ద సిసి రోడ్డు ఐ మాస్ లైట్స్ గురువారం అయ్యప్ప దేవాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ కలిసి అయ్యప్ప దేవాలయానికి భక్తులకు ఇబ్బందులకు కలగకుండా ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా యాత్ర గజ్వేల్ లో ప్రారంభించామని ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ యాత్రను ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రారంభమైందని రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టి గ్రామాలలో సర్పంచులను ఎంపిటిసి లను గెలిపించుకోవాలని నాయకులకు సూచించారు, ప్రజా పరిపాలనలో భాగంగా తూప్రాన్ పట్టణానికి నూతన కోర్టు మంజూరు ఉత్తర్వులను చూపిస్తూ ప్రజల అవసరాల కోసం దూరప్రాంతలకెళ్లేవారు ఇప్పుడు తూప్రాన్ పట్టణానికి కోర్టు మంజూరు కావడం వల్ల ప్రజల సమస్యలు తూప్రాన్ లోని పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు, కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా, జిన్న భగవాన్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, బాణాపురం రాజు చింత రవీందర్ రెడ్డి, కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సీనియర్ నాయకుడు నేత మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, గడప దేవేందర్, నాగులపల్లి వెంకటరెడ్డి, బజారు విశ్వరాజ్,దేవేందర్ రెడ్డి , షరీఫ్,దుర్గం నాగేష్, అప్సర్ ,అజర్ షారుక్, అయ్యప్ప ఆలయ కమిటీ గురుస్వాములు చిన్న లింగు శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి బజారు రూపేష్ , అయ్యప్ప మాలదారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామాల మాజీ సర్పంచులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొనడం జరిగింది.

# కడవేరుగు గ్రామంలో దుర్గమ్మ ఆలయం కడప ప్రతిష్ట



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో దుర్గమ్మ ఆలయం నిర్మాణం లో భాగంగా గురువారం రోజున ఆలయంలో కడప ప్రతిష్ట చేయడం జరిగింది.కడపకు పూజారి అజయ్ చారి గారు ప్రత్యేక పూజలు నిర్వహించి కడప ప్రతిష్ట చేసారు.ఈ కార్యక్రమంలో దుర్గమ్మ విగ్రహ దాత జల్లి రమేష్ తండ్రి నాగయ్య,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, తాళ్లపల్లి రమేష్, బాగోతపు బాలచందర్,పిట్టల యాదగిరి,నాయకం వెంకటేశం, వివిధ కులసంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులతో కలిసి చెక్కులు పంపిణీ చేసిన తహసిల్దార్



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: ప్రజా ప్రతినిధులతో కలిసి తహసిల్దార్ నరేష్ గురువారం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో62 మంది కళ్యాణ లక్ష్మి -షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 1లక్ష116 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నూతనంగా ఎన్నికై కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఏఎంసి చైర్మన్ లక్ష్మి శేషారెడ్డికి ప్రజాప్రతినిధులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ జెడ్పిటిసి యాదగిరి, మాజీ ఎంపీపీ సరోజన సాయిలు,మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా,పోలీస్ కృష్ణ ,మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, మాజీ ఎంపీటీసీ మన్నె నరేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంగమేశ్వర్, శ్రీధర్ ,ఫాజిల్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధా కిషన్, ఆర్ఐ ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలి

## జిన్నారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ : కలెక్టర్ వల్లూరు క్రాంతి



జిన్నారం మేజర్ న్యూస్:రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు.గురువారం జిన్నారం మండల కేంద్ర సమీపంలోని మినీ స్టేడియం వద్ద ఏర్పాటుచేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మిక తనిఖీ చేశారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రైస్ మిల్లుల వద్ద కోతలు లేకుండా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే దాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని దాన్యం తేమశాతం రాగానే వెంటనే కొనుగోలు చేసి సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరగా తరలించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో అరుణారెడ్డి, ఏవో రవీందర్ రెడ్డి, ఐకెపి ఎపిఎం నరేందర్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సర్వే వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలి: కలెక్టర్ వల్లూరు క్రాంతి

## జిన్నారంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించిన కలెక్టర్

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం పర్యటించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు కార్యాలయంలో సర్వే ఆన్లైన్ వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సమగ్ర కుటుంబ సర్వే పై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ఖచ్చితమైన సమాచారాన్ని అందించి సహకరించాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే సమాచారాన్ని పకడ్బందీగా తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. సర్వేలోని ప్రతి అంశాన్ని కోడ్ల రూపంలో నమోదు చేస్తున్నందున పూర్తి భద్రతగా ఉంటుందన్నారు. సూపర్వైజర్లు రూట్ ఆఫీసర్లు సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వే సమయంలో ఏమైనా



సందేహాలు ఉంటే అధికారులు సూపర్వైజర్లకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో అరుణ రెడ్డి, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# హరీష్ రావు రైతులను మోసం చేసే ప్రయత్నం..!

### -ఓబీసీసెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్



చిన్నకోడూరు,మేజర్ న్యూస్ : హరీష్ రావు తప్పుడు ప్రచారాలతో రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడని ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బంక చిరంజీవి యాదవ్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో జాప్యం జరగడం లేదని, 48గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమౌతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు బురద జల్లే ప్రయత్నం చేస్తూ రైతులను తప్పు త్రోవ పట్టించడానికి ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతోందని, పది రోజులు దాటినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావటం లేదని దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ.. విజయంతో ముందుకు వెళుతుందని చూసి తట్టుకోలేక హరీష్ రావు అబద్ధాలు మాట్లాడుతూ.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రూ. 500 గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ పరిపాలించి ప్రజలకు ఏమి చేయలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే, రైతులు అందంగా ఉన్నారని మతిస్థిమితం లేకుండా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో పలువురు అధికారులు ఇంకా బీఆర్ఎస్ అధికారంలో ఉందన్న భ్రమలో వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా భ్రమను వీడి తీరు మార్చుకుని పనిచేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అంకర్ మధు,బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి బల్ రాజ్, యువజన కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కూన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యారంగ పటిష్టతకు కృషి

### -ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

### -ఉపాధ్యాయుడి సహకారంతో క్రీడాదుస్తులు, బూట్లు పంపిణీ



బెజ్జంకి,సూర్యన్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో మెరుగైన విద్యను అందిస్తూ విద్యారంగ పటిష్టతకు ప్రభుత్వం కృషి చేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.గురువారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు కెమ్మసారం రవీందర్ సహకారంతో 60 మంది విద్యార్థులకు క్రీడాదుస్తులు,బూట్లను సమకూర్చగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు రవీందర్ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం అభినందనీయమన్నారు.చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవను అలవర్చుకోవాలన్నారు.అంతకు ముందు తోటపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో చేపట్టనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ పులి కృష్ణ,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,నాయకుడు చెప్యాల శ్రీనివాస్ గౌడ్,గూడెల్లి శ్రీకాంత్,షాదిక్, బైర సంతోష్,పార్టీ ఆయా విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో సమావేశం నిర్వహించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



దుబ్బాక (అర్ సి) దుబ్బాక మేజర్ న్యూస్: ఈరోజు దుబ్బాక సమీకృత కార్యాలయములో అబ్దుల్ హమీద్ అదనపు కలెక్టర్ రెవెన్యూ డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో సమావేశం గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా దుబ్బాక లో జరుతున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ) యొక్క ఫారములను వెబ్ సైట్ లో ఏ విధముగా నమోదు చేయాలో ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ నమోదు లో ఎడిట్ ఆప్షన్ లేనందున ప్రతి ఫారము చాలా జాగ్రత్తగా నమోదు చేయవలసిందిగా చెప్పారు. ఇట్టి కార్యక్రమములో మండల తహశీల్దార్ మునిసిపల్ కమీషనర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



బెజ్జంకి,సూర్యన్యూస్:దమండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజులు బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక పెద్దమ్మ తల్లి దేవాలయం ఆవరణంలో ముదిరాజుల జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల ముదిరాజ్ కులస్తులు,సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తరుగు పేరిట దోపిడీ చేస్తున్న రైస్ మిల్ పై చర్య తీసుకోవాలి





పాపన్నపేట మేజర్ న్యూస్: తరుగు పేరుతో దోపిడీకి పాల్పడుతున్న రైస్ మిల్ యజమానిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు తమ వరి ధాన్యాన్ని లక్ష్మీ నగర్ శివార్లో గల దత్త సాయి రైస్ మిల్ కు తీసుకెళ్తే తరుగుపెరిట దోపిడీ చేస్తున్నాడని వారు ఆరోపించారు. తాము ప్రతి సంచికి 42 కిలోల 200 గ్రాముల చొప్పున పంపినప్పటికీ తరుగు పేరిట దోపిడీ చేస్తున్నాడని వారు పేర్కొన్నారు. నార్సింగ్ గ్రామని కిచెందిన నర్సింలు అనే రైతుతమ వద్ద రెండు క్వింటాళ్ల 70 కిలోలు తరుగు తీశాడని ఆరోపించారు, తమ వద్ద ఒక క్వింటాల్ 70 కిలోల తరుగు తీసాడని నార్సింగి గ్రామానికి చెందిన దశరథ్ అనే అనే రైతు ఆరోపించాడు. ఈ రైస్ మిల్ యాజమాన్యం రైతుల వద్ద తగు పేరిట పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని వారు ఆరోపించారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు చెకుముకి పోటీలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీలు గ ం ం ం వా ం ం నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మద్దూర్ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ, లద్నూర్ హై స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతి అందుకున్నారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో మద్దూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ కేజీబీవీ విద్యార్థులు ద్వితీయ బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్ శర్మ, సర్వర్, చంద్రబాను, శ్రీనివాస్ రెడ్డి, నవీన్, కరుణాకర్, రఘుపతి, ప్రమోదిని కనకయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పెండింగ్ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు

## రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై మాలలు కావాలి సింహగర్జనను జయప్రదం చేయాలి : బుట్టి సత్యనారాయణ




చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల కళాశాలలు బంద్ చేసిన సిఎం స్పందించకపోవడం దారుణంప్రజా విజయోత్సవాలకు ఉన్న పైసలు ఫీజు బకాయిల విడుదలకి లేవా ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రామగళ్ల నరేష్ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల చదువులకి ఆటంకం కలుగుతుందని ఫీజు బకాయిల విడుదల లేక రాష్ట్రంలో కళాశాలలు బంద్ చేసిన ప్రభుత్వం స్పందించకుండా మౌనంగా ఉంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, ప్రజా విజయోత్సవలకు ఉన్న పైసలు ఫీజు బకాయిల విడుదలకి లేవా అని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గురువారం రోజున పెండింగ్ స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు బకాయిలు విడుదల లేకపోవడం మూలంగా విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం ఏ విధమైన ఇబ్బందులు పడుత ఉన్నారో అదేవిధంగా ప్రైవేట్ బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు కూడా సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవన కిరాయిలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో కళాశాలలను నిర్వహణ చేయలేమని దసరా తర్వాత డిగ్రీ కళాశాలలు నాలుగు రోజులు నిరవధిక బంద్ చేస్తే వారంలో ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి విడుదల చేయకపోవడం మూలంగా ఇచ్చిన మాట తప్పారని దీంతో నేటి నుండి మళ్లీ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు బంద్ నిర్వహించడం పరీక్షలు బహిష్కరిస్తామని ప్రకటించడంతో దీని ప్రభావం విద్యార్థుల విద్యాసంవత్సర భవిష్యత్తుపై పడుతుందని ఓవైపు అనేక సెలవులు వల్ల ఇప్పుడిప్పుడే అకాడమిక్ తరగతులు సక్రమంగా జరుగుతూ కొన్ని యూనివర్సిటీల్లో సెమిస్టర్ పరీక్షల నిర్వహణ నాలుగు, అయిదు రోజుల్లో జరుగనున్నాయని, కొన్ని యూనివర్సిటీలో పరీక్ష ఫీజుల తేదీలు వచ్చాయని ఇప్పుడు బంద్ వల్ల విద్యార్థులు చాలా నష్టపోతారని, కొన్ని యూనివర్సిటీల్లో పరీక్షలు వాయిదా అంటూ ప్రచారం జరగటం వల్ల విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని, ప్రభుత్వం ఫీజు బకాయిల పట్ల మొండి నిర్లక్ష్యాన్ని విడాలని రేవంత్ రెడ్డి గారు ఆనాడు ప్రతిపక్ష హోదాలో ఫీజు బకాయిలను తాము అధికారంలోకి రాగానే విడుదల చేస్తామని చెప్పారని నేడు అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా పెండింగ్ ఫీజు బకాయిలు ఇవ్వకపోవడం సీఎం వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయడంలో సీఎం నిర్లక్ష్యం సరికాదని ప్రభుత్వం వెంటనే విద్యార్థులు చదువులను వారి భవిష్యత్తునీ దృష్టిలో పెట్టుకొని డిగ్రీ కళాశాలల వారితో చర్చించి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని నరేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆకుల శిరీష, ఎద్దు కార్తీక్, పోతుగంటి సాయికిరణ్, రమేష్, రాజు ,స్వప్న ,అంజలి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# తూప్రాన్ లో మాలల మహా పాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో అంబేడ్కర్, జాగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద మాలల మహా పాదయాత్ర కర పత్రం ఆవిష్కరణ చేసి మాల మహానాడు నాయకులు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నెత్రుత్వంలో పాద యాత్ర ఈనెల 25న తూప్రాన్ పట్టణానికి చేరుకుంటుంది పేర్కొన్నారు , తూప్రాన్ మండలం లోని మాలలు, మాల ఉప కులాలు పెద్దఎత్తున పాల్గొనాలని స్వాగతం తెలిపారు, ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంగం అధ్యక్షులు పసుల నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, భైరం సత్య లింగం, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల అశోక్ కుమార్, నాయకులు, ఎర్రుల లక్ష్మణ్, కొరబోయిన ప్రవీణ్ కుమార్,దొంతి రాజేశ్వర్,పర్స ప్రభాకర్,చిట్టిమిళ్ల సత్యం పర్స పోచేందర్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఎర్రుల రామ్ ప్రసాద్,ఎర్రుల బాల్ రాజ్, సాయి ప్రసాద్,శాస నాగేంద్ర ప్రసాద్, చిట్టిమిళ్ల బాలు, నవీన్ కుమార్, నర్సాపురం నాగ రాజు, ప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దృష్టి చేర్యాల వైపు మళ్ళించడానికి సంకల్ప దీక్ష

## :జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : ప్రభుత్వం దృష్టి చేర్యాల వైపు మళ్ళించడానికి ప్రజా సంకల్ప దీక్ష నిర్వహిస్తున్నట్లు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో సంకల్ప దీక్షకు సంబంధించిన కరపత్రాలను జేఏసీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్దాల తరబడి ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాల ప్రాంతం గత కొంతకాలం నుండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కోవడం కారణంగా బలమైన స్థానిక రాజకీయ నాయకత్వం లేకపోవడం కారణంగా నేడు తన ఉనికి అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారిన దశలో ఈ ప్రాంత బిడ్డలుగా చేర్యాల ప్రాంతానికి పూర్వవైభవం మళ్లీ తీసుకురావడం కోసం ఈ ప్రాంత ప్రజలుగా ప్రజలతో మమేకమై రాజకీయ పార్టీలను ఒకే ఏజెండాపై తీసుకొచ్చి ఆ ఎజెండాలు ప్రజల ఎజెండాగా మార్చి రెవెన్యూ డివిజన్ సాధించి రానున్న రోజుల్లో 2026లోపు దిలిమిటేషన్ లో అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసుకునే క్రమంలో ఈ నెల 30న నిర్వహించే ప్రజాసంకల్ప దీక్షకు సబ్బండ వర్గాల ప్రజలు ఆ దీక్షలో పాల్గొని బలమైనటువంటి ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసమే ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పుర్మ ఆగం రెడ్డి, అంకుగారి శశిధర్ రెడ్డి, గిరి కొండల్ రెడ్డి, తోకల ఉమారణి, అందె అశోక్, అందె బీరయ్య, పిల్లి చంద్రం, చెరుకు రమణారెడ్డి, రామడుగు బాలరాజు, ఇర్రి ఉమాసురేశ్ రెడ్డి, చేటుకూరి కమలాకర్, పుర్మ సంజీవ రెడ్డి, తడక లింగమూర్తి, తాళ్లపల్లి రమేష్, ఆవుశర్ల యాదయ్య, ఎండీ. ఎక్బాల్, ఈరి భూమయ్య, కోల సాయిలు, ఎండీ. జహురద్దీన్, అంబటి అంజయ్య గౌడ్, కరెడ్ల రఘుపతి రెడ్డి, టీవీ నారాయణ, జంగిలి యాదగిరి, మంకాల నగేష్, వలబోజు నర్సింహా చారి, సనవాల ప్రసాద్, పాకాల ఇసాక్, కామల్ల అనిల్, గూడ రాజిరెడ్డి, బండి శ్రీనివాస్, ఆరుట్ల వినిత్, పుట్ట రమేష్, సిద్దిరాం భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడింగ్ చేసుకోవాలి

కుల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం వరి ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడింగ్ చేసుకోవాలి కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు రైతులకి సంబంధించిన వరి ధాన్యాన్ని లారీలకు ఇబ్బంది కలిగించకుండా వెంటనే అన్లోడింగ్ చేయాలని రైస్ మిల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు రైతులు రోడ్లపై వరి ధాన్యాలు కుప్పలుగా పోయకూడదని తెలిపారు రోడ్డుపై వెళ్లి వాహనాలకు ఇబ్బంది కలిగించకూడదని రోడ్లపై వరి ధాన్యంతో పాటు కుప్పలపై రాళ్లు పెట్టవద్దని అలా పెట్టాడితే రోడ్లపై వెళ్లే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు



# పంచాయతీ కార్యదర్శిని వెంటనే నియమించాలని

## సీనియర్ అసిస్టెంట్ కు వినతి



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు గ్రామంలో గత వారం రోజులుగా పంచాయతీ కార్యదర్శి లేకపోవడం చేత గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని సిపిఐ డివిజన్ కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 3500 కలిగి జనాభా ఉందని ఎప్పటికీ పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. వివిధ రకాల సమస్యలు గ్రామంలో పేరుక పోవడం చేత గ్రామ ప్రజలు అనేక పనుల కోసం గ్రామపంచాయతీ చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శిని వెంటనే నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల లింగం, పొనుగంటి శ్రీనివాస్ రెడ్డి, గదరాజు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# టీ.పీసీసీ ప్రెసిడెంట్'ను కలిసిన బొల్లారం కాంగ్రెస్ నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్ : టి . పి సి సి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్'ను పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి గురువారం నగరంలోని గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంస్థగతంగా ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి అంశాలను ఆయనకు వివరించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీ.పీసీసీ మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ , మండల్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆర్థిక సాయం



జిన్నారం మేజర్ న్యూస్ : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు పోచమ్మ బస్తికి చెందిన పెయింటర్ కరుణాకర్ ఇంట్లో గత వారం రోజుల క్రితం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఇంట్లోని ఫ్రిడ్జ్, కూలర్, వాషింగ్ మెషిన్, టీవీ ఇతర సామాగ్రి, సర్టిఫికెట్స్ పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ఆయన మిత్రుడు చౌదరి ఇద్దరు కలిసి పేద కుటుంబానికి పెద్ద మనసుతో ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. కష్టకాలంలో తోడుగా నిలుస్తూ 10, 000వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం మానవత్వం అన్నారు. ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు ఇమ్రాన్ పాల్గొన్నారు.

# ధరణి మోసాల పుట్టపై డిసెంబర్ 9న సదస్సు

సిద్దిపేట:మేజర్ న్యూస్: ధరణి ఒక మోసాల పుట్టగా తయారై రైతులను నరక యాతనకు గురి చేస్తుందని తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ చాతిరి స్వామి ఆరోపించారు. రెవెన్యూ చట్ట సవరణలు, భూసంస్కరణల కేంద్రంగా జరపాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 9న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు కార్యక్రమ కరపత్రికను సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి నాయకులతో కలిసి ఆవిష్కరించారు చాతిరి స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు పరిచిన ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలోకి విసిరి పారేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు భూమాత పేరుతో అదే ధోరణి అవలంబించడం సరికాదన్నారు. రెవెన్యూ సంస్కరణను భూ సంస్కరణలతో జోడించి రూపొందించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర సదస్సులో అందరూ పాల్గొని విజయవంతం



చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టి యూ ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మేకల రాములు, రైతు కూలీ సంఘం నాయకులు కిసరి ఎల్లం, మల్లేశం, గొర్ల ప్రభాకర్, మల్లుపల్లి ఎల్లం పాల్గొన్నారు.

# లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రివ్యూ
## సమావేశంలో సిద్దిపేట జడ్జి



సిద్దిపేట:మేజర్ న్యూస్: న్యాయవాదులకు నూతన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు సిద్దిపేట జడ్జి స్వాతి రెడ్డి. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ అడ్వకేట్స్, స్టాఫ్ మెంబెర్స్ తో గురువారం మంత్లీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు సిద్దిపేట జిల్లా జడ్జి స్వాతి రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ ఏ డి సి ల న్యాయవాదులు కొత్త చట్టాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. న్యాయ సేవల నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ 15100కు వచ్చే ఫోన్ కాల్స్ లకు న్యాయవాదులు న్యాయపరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. సిద్దిపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తమ సమావేశం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కార్యాలయానికి సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించడంతో పాటు, కార్యాలయ పనితీరును పర్యవేక్షించారు. అనంతరం రిజిస్టర్ వినియోగించే విధానంపై అవగాహన కల్పించి పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ఎన్. బాలయ్య, ఏ. శ్రీకర్ రెడ్డి, సిహెచ్ శరత్ బాబు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, స్టాఫ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం యూనిట్ల మధ్య ఒప్పందం అభినందనీయం
## : ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సునీత



సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి సిద్దిపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 విభాగం, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సిద్దిపేట ఎన్.ఎస్.ఎస్ విభాగం సంయుక్తంగా ఒప్పంద పత్రాలను కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.సునీత మాట్లాడుతూ రెండు కళాశాలల మధ్య ఒప్పంద పత్రాలు ఆదర్శనీయం, అభినందనీయమన్నారు. ఈ ఒప్పంద పత్ర కాలం రెండు సంవత్సరాలుగా నిర్ణయించారని ఈ ఒప్పందం ప్రకారం రెండు కళాశాలల వాలంటీర్లు రాష్ట్ర, జాతీయ కార్యక్రమాలను కలిసి చేయాలని సూచించారు. వివిధ వ్యక్తిత్వం, వికాస కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నవ చైతన్యాన్ని నింపి వారిలో పౌర స్పృహ కల్పించడంతోపాటు వాలంటీర్లు, ప్రోగ్రాం అధికారులు ఒకరికొకరు మార్పిడి ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారని అలాగే విద్యార్థులను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లి సేవా భావాన్ని వారిలో కలుగ చేస్తారని తెలియజేశారు. ముఖ్యంగా ఒక గ్రామాన్ని లేదా కాలనీని దత్తత తీసుకోని సేవా కార్యక్రమాలను చేస్తామని ఇంకా ఆర్థిక, సమాజిక, విద్యా మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలపై సర్వే నిర్వహించి నివేదికను రూపొందించి సంబదించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సత్యనారాయణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు, ప్రోగ్రాం అధికారులు డా.ఎం శ్రద్ధానందం, డి.నగేష్, తెలుగు లెక్చరర్ సి.హెచ్.కనక చంద్రం, వైస్ ప్రిన్సిపాల్ డా.పి.అయోధ్య రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డా.గోపాల సుదర్శనం, అధ్యాపకులు డా.కె.రాణి, డా.పుణ్యమ్మ, బి. కృష్ణయ్య, జి.బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మండల కాంగ్రెస్ నాయకులు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి నానమ్మ ఆవుల రామమ్మ దశదినకర్మ మాసాయిపేటలో జరిగిన కార్యక్రమానికి రామాయంపేట మాజీ ఎమ్మెల్యే అంకిరెడ్డి గారి విటల్ రెడ్డి ఆవుల రాజిరెడ్డి. మెదక్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసినీ రెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చందాపురం మధుసూదన్ రెడ్డి గంగసాని మహేశ్వర్ రెడ్డి మరెల్లి అనిల్ కుమార్ దేవన్న గారి శేఖర్ ఏళ్లుగారి శ్రీనివాస్ రెడ్డి. గోవింద గారి శేఖర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ శ్రేయులు భారీ ఎత్తున పాల్గొన్నారు వారికి ఘనంగా నివాళులుఅర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు పలువురు విద్యార్థులు ఎంపిక

## విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేస్తున్న ఎంఈఓ బచ్చలి సత్తయ్య



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పరీక్ష సంబరాలు నిర్వహించగా ఏడు పాఠశాలలకు చెందిన విద్యార్థులు వీటిలో పాల్గొనగా జెడ్ పి హెచ్ ఎస్ కుకునూరు పల్లికి చెందిన కళ్యాణ్, హరిప్రియ, వైశాలి మరియు ప్రైవేటు పాఠశాల విభాగంలో విజయలక్ష్మి మెమోరియల్ హై స్కూల్ విద్యార్థులు ప్రణీత్ కుమార్, కృపా, గంగా, ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించారు. జిల్లాస్థాయి సంబరాలు నవంబర్ 28న జరగనున్నాయి. చెకుముకి పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానం వైపు పై అవగాహన పెంపొందించుకొని, సమాజాన్ని తీర్చిదిద్దే విధంగా తయారవ్వాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో లకుడారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకిరెడ్డి, మంగోల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర శాస్త్రి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కన్వీనర్ రామచంద్రం అంజయ్య, మల్లారెడ్డి, బాలక్షన్ ,మహేష్, రాజేష్ ,జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ జి ఎఫ్ బాక్సింగ్ పోటీల్లో ఆరు బంగారు పథకాలు

## - జడ్.పి.హెచ్.ఎస్, కుకునూరు పల్లి విద్యార్థులు
## - విద్యార్థులు రాష్టస్థాయిలో పోటీల్లో రాణించాలి.ఎంఈఓ బి.సత్తయ్య



కుకునూరు పల్లి, మేజర్ న్యూస్ : కొండపాకలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా బాక్సింగ్ బాల బాలికల విభాగం క్రీడాకారులు ఎంపిక, జడ్పీహెచ్ఎస్ కుకునూరు పల్లి నుండి ఆరుగురు విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకాలు సాధించారని, ఎంఈఓ బచ్చలి సత్తయ్య మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా బాక్సింగ్ క్రీడా విభాగాల్లో అత్యంత ప్రాధాన్యం ఉన్నటువంటి క్రీడలో విజయం సాధించి ఆరుగురు విద్యార్థులు నాగులపల్లి భాను మల్లం నితీష్ ఎండి ఖలీల్ ఎండి ముస్తకిం ఎలగారి అరుణ్ నల్ల శివాని లు రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గెలుపొందిన విద్యార్థులు ఈనెల 22 నుండి 24 వరకు హైదరాబాదులో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్ర క్రీడా పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కాగిత నవనీత ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# రైతు వేదికలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ



మద్దూర్/మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అంశాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేసేందుకు ప్రభుత్వం డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని చేపట్టిన. దీనిలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అధికారులు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహమ్మద్ ఏజ్ రహీం మాట్లాడుతూ ఆపరేటర్లు సర్వేలోని అంశాలను తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్ చేసే క్రమంలో ఆపరేటర్లు నిర్లక్ష్యంగా వహించకూడదన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ వరదరాజు, ఆర్ ఐ రమేష్, ఏ ఎస్ ఓ మహేందర్, ఈసీ పరుశరాములు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రజా సమస్యల పరిష్కారం

**రేవంత్ రెడ్డి చేతుల మీదుగానే ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం - సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజా సమస్యల ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ సింగారంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రభుత్వ పథకాల ప్రచార రథంను గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం సృష్టించిన సమస్యలను అధిగమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని అన్నారు. మొదటి నెలలోనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత గృహ విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, వరుసగా రైతు రుణమాఫీ లను చేశారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఆలస్యం అవుతుందని ప్రజలు భావిస్తున్నారని, కానీ గత ప్రభుత్వం చేసిన అనవసర అప్పులతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధిక మొత్తంలో వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్యాకేజీలు ఇచ్చామని కెసిఆర్,కేటీఆర్, హరీష్ రావులు చెప్పుకుంటున్నారని, గత ఏడాదిగా ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్న కాంగ్రెస్ నాయకులకు ముంపు గ్రామాల ప్రజల సమస్యలు అర్థమయ్యాన్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగానే ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా నర్సారెడ్డి తెలిపారు. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారంతో పాటు మరింత అభివృద్ధి చేయనున్నట్లు స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా వరంగల్, వేములవాడ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు ప్రకటించి పనులు ప్రారంభించారని, గజ్వేల్లో కూడా ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న పథకాలను సాంస్కృతిక సారధి కళాకారులతో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు నర్సింహారెడ్డి వహీద్, యాదయ్య సుఖేందర్ రెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాముడు గౌడ్, నాయకులు సమీర్, లక్ష్మారెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, జంగం రమేశ్ గౌడ్, గాడేపల్లి శ్రీనివాస్, శివారెడ్డి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, జహీర్, అస్గర్, గుంటుకు శీను, కొడకల్లా బాలు, దప్పు గణేష్ గ్రామ అధ్యక్షుడు రాములు, రమేష్ రుద్రారం సత్యనారాయణ, లష్కర్ సత్తయ్య, గోపాల్ రెడ్డి, నర్సింలు, సాంస్కృతిక సారధి కళాకారులు శ్యామ్,రవి, ప్రకాష్,కనకయ్య, బిక్షపతి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే క్వాలిటీ డేటా ఎంట్రీ

## 516 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...సమగ్ర కుటుంబ సర్వే క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంగా 516 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే డేటా ఎంట్రీ పై సంబంధిత మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే కంప్యూటర్ ఆపరేటర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. చిన్న పొరపాట్లకు కూడా తావివ్వకుండా క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంగా ప్రణాళిక ప్రకారం డేటా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లు చేసిన డేటా ఎంట్రీని ఎన్యుమరేటర్ తప్పనిసరిగా పరిశీలించి ఓకే చేయాలన్నారు. జిల్లాలో సమగ్ర సర్వే నిన్నటి వరకు 86% శాతం పూర్తయిందని తెలిపారు. 516 డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఇందుకోసం నియమించినట్లు తెలిపారు, 20 మంది ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు 04 ఎంపీ ఎస్వోలు-19 ఈ డేటా ఎంట్రీ లో పాల్గొంటారని తెలిపారు. అంతకుముందు సామాజిక ఆర్థిక విద్యా రాజకీయ కుల సర్వే డేటా ఎంట్రీ పై రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఈడియం సందీప్ ఆపరేటర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లకు యూజర్ ఐడి పాస్వర్డ్ ఇవ్వడం జరుగుతుందని లాగిన్ అయిన తర్వాత పాస్వర్డ్ చేంజ్ చేసుకోవాలని లైవ్ సర్వర్ ప్రొటెక్షన్ అనే వెబ్సైట్ను ఉపయోగించాలన్నారు సందీప్ వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ముఖ్య ప్రణాళికాధికారి బద్రీనాథ్, సంబంధిత ఎంపీడీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సర్వే వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలి

**- వేగంగా సర్వే పూర్తి చేయాలి. - సర్వే పై ప్రజలు అపోహలు పెట్టుకోవద్దు. - ఎన్యుమరేటర్లు అడిగిన ప్రతి సమాచారాన్ని ప్రజలు అందించాలి. : జిన్నారం మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి ,రాజకీయ, కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుటుంబ సర్వే వివరాలలో తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎన్యుమరేటర్లకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.గురువారం మండల కేంద్రమైన జిన్నారంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లతో మాట్లాడి సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే పై ప్రజలు అపోహలు పెట్టుకోకుండా సర్వే సిబ్బంది అడిగిన ప్రతి సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. సర్వేలో తీసుకున్న వివరాలు గోప్యం గా ఉంటాయని ప్రతి అంశాన్ని కోడుల రూపంలో రాస్తున్నందున సర్వేకు పూర్తిస్థాయి భద్రత ఉంటుందన్నారు. సర్వే పై ప్రజలు అపోహలు పెట్టుకోవదన్నారు. సర్వే సిబ్బంది కి పూర్తిస్థాయిలో ప్రజలు సహకరించి వారు అడిగిన వివరాలు అందజేయాలని సూచించారు. సూపర్వైజర్లు రూట్ అధికారులు సర్వే పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే సిబ్బందికి వచ్చే అనుమానాలను వెంటవెంటనే సూపర్వైజర్లు అధికారులు నివృత్తి చేసి కచ్చితత్వంతో కూడిన సర్వే జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భిక్షపతి , ఎం పి డి ఓ అరుణారెడ్డి , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ప్రజా పాలన విజయోత్సవాలపై కళా ప్రదర్శన

**ఆటపాటలతో అవగాహన సారధి కళాకారులు జక్కపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో సాంస్కృతిక ప్రదర్శన.**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రజా పాలన జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్స వాలలో భాగంగా నర్సాపూర్ మండలం, నర్సాపూర్ , జక్కపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు సారధికళాకారులచే పాటలు పాడటం జరిగింది.గ్రామాలలో ప్రజాపాలన పైన ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆటపాటలతో అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా ఇప్పటివరకు ప్రజలకు చేరువైన మరియు చేరనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ వివరించారు.రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమంలో ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు, పండుగలా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తూ పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీం లీడర్ సిద్దులు సాంస్కృతి సారధి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతాలకు ఆహ్వానం



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : ఈనెల 24వ తేదీన సంగారెడ్డిలో బ్రాహ్మణ సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక సత్యనారాయణ వ్రతాలు మాతాపితుల వందన కార్యక్రమానికి హాజరు కావలసిందిగా పెద్ద శంకరంపేట బ్రాహ్మణ బంధువులు బ్రాహ్మణ కుటుంబాలకు ఆహ్వానం పలికారు గురువారం బ్రాహ్మణ సేవా సమాజం పెద్ద శంకరంపేట శాఖ సభ్యులు పట్టణంలోని బ్రాహ్మణుల ఇంటింటికి వెళ్లి ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వానం పలికారు 24వ తేదీ ఉదయం 3 గంటలకు పూజారి కార్యక్రమాలు జరుగుతాయని గణపతి హెూమం మాతా పితుల మందన కార్యక్రమం అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతాలు అనంతరం పేద బ్రాహ్మణ ఆశీర్వాదం ప్రముఖుల ప్రవచనాల కార్యక్రమం ఉంటాయని తెలిపారు.

## గురు స్వామికి సన్మానం



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్: గత 32 సంవత్సరాలు గా అయ్యప్ప స్వామి దీక్ష తీసుకుంటూ అయ్యప్ప దీక్ష చేస్తున్న రామచంద్ర గారి గురుస్వామికి హైదరాబాదు నుండి వచ్చిన అయ్యప్ప స్వాములు సన్మానం చేశారు హైదరాబాదులోని బీరంగూడ ప్రాంతంలో ఉండే అయ్యప్ప స్వాములు ప్రతి సంవత్సరం పెద్ద శంకరంపేటలోని వేణుగోపాల స్వామి ఆలయంలో రామచంద్ర చారి గురుస్వామి చేతులమీదుగా మాల ధారణ చేస్తూ వస్తున్నారు ఆకోవలోని గురువారం మణికంఠ స్వాముల తో పాటు పలువురు స్వాములు మాలధారణ చేశారు ఈ సందర్భంగా హైదరాబాద్ స్వాములు గురు స్వామిని భక్తితో సన్మానించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మురళి పంతులు గురుస్వామి రాజు గురుస్వామి సుదీర్ గురుస్వామి సురేంద్ర గురుస్వామి అనిల్ స్వామి నాగేంద్రబాబు స్వామి తోపాటు పలువురు స్వాములు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: బాలిక అదృశ్యమైన సంఘటన రేగోడు మండలం చౌదర్ పల్లి లో చోటు చేసుకుంది. రేగోడు ఎస్సై పోచయ్య గురువారం సాయంత్రం వెల్లడించిన వివరాల ప్రకారం రేగోడు మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన భాస్క సాయిలు కూతురు శ్రావణి(20) ఈనెల 8వ తేదీన అదృశ్యమైందని చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ తెలియలేదని గురువారం సాయంత్రం రేగోడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈమె ఆచూకీ తెలిసినవారు. రేగోడు పోలీస్ స్టేషన్ నెంబర్ 8712657926 కు తెలియజేయాలని ఎస్సై పేర్కొన్నారు.